# మహాభారత విజ్ఞాన సర్వస్వం

(ENCYCLOPAEDIA OF ANCIENT INDIAN SOCIETY AND CULTURE)

రచయిత

డా॥ గుంజి వెంకటరత్నం

పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు

సి.కె.యం. డిగ్రీ & పి.జి. కళాశాల, వరంగల్.

ఎమెస్కో

**Mahabharata Vijnana Sarvasvam**
(ENCYCLOPAEDIA OF ANCIENT INDIAN SOCIETY AND CULTURE)
- Dr. Gunji Venkataratnam

**మహాభారత విజ్ఞాన సర్వస్వం**
**- డాక్టర్ గుంజి వెంకటరత్నం**
16-7-263, దయానంద కాలనీ, వరంగల్.
చరవాణి : 9951907390

సంపాదకులు
**డా॥ డి. చంద్రశేఖర రెడ్డి**

ముద్రణ : **ఆగష్టు, 2021**

ISBN : 978-81-952308-6-0

మూల్యం : **రూ 1,000/-**

ప్రింటర్స్
**రైతునేస్తం ప్రెస్**
హైదరాబాద్

ప్రచురణ
***ఎమెస్కో బుక్స్ ప్రై.లి.***
1-2-7, బానూ కాలనీ
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ
హైదరాబాద్ - 500 029
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028
e-mail : emescobooks@yahoo.com,
www.emescobooks.com

బ్రాంచ్ ఆఫీసు
33-22-2, చంద్రం బిల్డింగ్స్
సి.ఆర్. రోడ్, చుట్టుగుంట
విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్.
ఫోన్ : 0866-2436643
e-mail : emescovja@gmail.com
e-mail : sahithi.vja@gmail.com

# విషయసూచిక


| | |
|---|---|
| నామ విజ్ఞానం | **1-517** |
| సూక్తి విజ్ఞానం | **519-652** |
| శాస్త్ర విజ్ఞానం | **653-1440** |
| అనుబంధాలు | **1441-1456** |

# నామ విజ్ఞానం

**అంగదుడు:** వానర రాకుమారుడు. వాలి కొడుకు. వాలి మరణానంతరం చిన్నాన్న అయిన సుగ్రీవుని వద్దకు చేరాడు. రాముడు సుగ్రీవుని మైత్రితో సీత లంకలో నున్నట్లు తెలుసుకొని రావణుని వద్దకు మొదట రాయబారిగా అంగదుని పంపాడు.

రాయబారిగా పోయిన అంగదుడు శ్రీరాముడి పౌరుష ప్రాభవాలను రావణునికి వివరించి, సీతాదేవిని ఒప్పగించి శ్రీరాముని శరణు కోరవలసిందిగా చెప్పాడు. కోపించిన రావణుడు, రాక్షస వీరులను అంగదుని బంధించ వలసిందిగా ఆజ్ఞాపించాడు. అది గమనించిన అంగదుడు అతివేగంతో ఆకాశాని కెగిరాడు. ఆ వేగ తీవ్రతకు రాక్షస వీరులు సుడివడి క్రింద పడిపోయారు. అంగదుడు శ్రీరాముని సముఖానికి పోయి జరిగింది నివేదించాడు. (అరణ్య.7. 58-63)

అంగదుడి రాయబారం విఫలం కావడంతో శ్రీరాముడు వానరసైన్యంతో రావణుడిపై దండెత్తాడు. ఆ దండుకు ముందు హనుమంతుడు నిలువగా అంగదుడు దండు రక్షకుడిగా మరో దిక్కున నిలిచాడు. మిగతా రెండు దిక్కుల్లో నలుడు, నీలుడు నిలిచారు. (అరణ్య.7.42, చూ.హనుమంతుడు)

**అంగరాజు 1 :** ఉత్తమ క్షత్రియుల భార్యలందు ధర్మ మార్గంలో బ్రాహ్మణుడికి జన్మించిన వంశోద్ధారకులైన క్షత్రియుల్లో అంగరాజు ఒకడు. ఈయన పెరిగి పెద్దవాడై రాజర్షిగా కీర్తిగాంచాడు.

బలిమహారాజు భార్య సుదేష్ణ. సంతానకాంక్షతో నున్న బలి తనకు వంశోద్ధారకుడైన పుత్రుని ప్రసాదించ మని దీర్ఘతముడనే మహర్షిని కోరాడు. పుట్టు గ్రుడ్డియైన దీర్ఘతముని అసహ్యించుకున్న సుదేష్ణ, తనకు మారుగా దాది కూతురుని అతడి వద్దకు పంపింది. ఆమెకు దీర్ఘతముని వలన కాక్షీవదాదులనే పదకొండు మంది పుత్రులు జన్మించారు. అది తెలిసిన బలి తన వంశాంకురమైన కుమారుడు కావాలనే బలీయమైన కోరికతో మళ్ళీ భార్య సుదేష్ణను మహర్షి వద్దకు పంపాడు. ఆ మహర్షి వరప్రసాదంగా వంశోద్ధారకుడు, బలశాలి అయిన అంగరాజు జన్మించాడు. (చూ.దీర్ఘ తముడు, బలిమహారాజు) (ఆది. 4-234 - 237)

**అంగరాజు 2 :** కర్ణుడి మరోపేరు. కౌరవ పాండవుల అస్త్ర విద్యా ప్రదర్శనలో కర్ణుడు కూడా పాల్గొన్నాడు. అప్పుడు కర్ణార్జునులు ఒకరిని మించి ఒకరు తమ అస్త్రవిద్యలు ప్రదర్శించారు. అస్త్ర విద్యా ప్రదర్శన రానురాను పోరుగా పరిణమించింది. అప్పుడు గురువులు కలుగ జేసుకొని ఆపోరు మాన్పించి, రాకుమారుడైన అర్జునుడితో రాకుమారుడే పోరు సలిపేందుకర్హుడని చెప్పారు. కర్ణుడి బలపరాక్రమాదులకు ఆకర్షితుడైన దుర్యోధనుడు కల్పించుకొని, అప్పటికప్పుడు కర్ణుని అంగరాజ్యానికి పట్టాభిషిక్తునిచేసి, రాజుగా చేశాడు. అది మొదలు కర్ణుడు అంగరాజుగా ప్రసిద్ధికెక్కాడు. (చూ.కర్ణుడు)

**అంగారకుడు:** సౌవీర దేశ రాకుమారుల్లో ఒకడు. వీరు పండ్రెండు మంది సోదరులు. అంగారకుడు, కుంజరుడు, సృంజయుడు, సుప్తకుడు, శత్రుంజయుడు, సుప్రబుద్ధుడు, శుభంకరుడు, శూరుడు, గాధి, గుహకుడు, బలాఢ్యుడు, భ్రమంకరుడు. వీరందరూ సింధు రాజైన సైంధవుని (దుశ్శల భర్త-దుర్యోధనాదుల బావ) అనుచరులు.

పాండవులు అరణ్యవాసంలో నుండగా మిత్రులతో ఒక స్వయంవరానికి పోతూ మధ్య మార్గంలో ద్రౌపదిని చూచి సమ్మోహితుడైన సైంధవుడు, ఆమె ఒంటరిగా ఉండడం చూచి, బలాత్కరించి, తనరథంపై ఎక్కించు కొని పోయాడు. అది తెలిసిన పాండవులు పారిపోతున్న సైంధవుని చుట్టుముట్టారు. సైంధవుని సేనలకు పాండవులకు యుద్ధం జరిగింది. అప్పుడు అంగార కాదులు పాండవుల నెదిరించి పోరాడారు. ఆ యుద్ధంలో సౌవీర కుమారులు పన్నెండు మందిని అర్జునుడు వధించాడు. (అరణ్య. 6-200 - 233)

**అంగారపర్ణుడు:** ఒక గంధర్వుడు. ఇతని భార్య కుంభీనసి. భార్యా సమేతుడైన అంగారపర్ణుడు ఒకనాటి అర్ధరాత్రి గంగానదిలోని సోమ శ్రవ తీర్థంలో జల క్రీడలాడు తున్నాడు. అదే సమయంలో పాండవులు తమ తల్లితో పాంచాల దేశం పోతున్నారు. పాండవులను చూచిన అంగారపర్ణుడు, వారు తన ప్రాంతాల్లో తిరుగరాదని హెచ్చరించాడు. దాంతో అర్జునుడు అంగారపర్ణుని ఎది